క్లుప్తంగా

అంబేడ్కర్‌కు ఘన నివాళి



అంబేడ్కర్‌కి నివాళులర్పిస్తున్న కనకరావు

కందుకూరు అర్బన్: భారత రాజ్యాంగ రూపకర్త డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ 132వ జయంతి సందర్భంగా 1వ తేదీ నుంచి 14 వరకు ఆయన జయంతి ఉత్సవాల్లో భాగంగా స్థానిక అంబేడ్కర్ విగ్రహానికి రాష్ట్ర మాదిగ కార్పొరేషన్ చైర్మన్ కొమ్మూరి కనకారావు శుక్రవారం నివాళులర్పించారు. ఆయన మాట్లాడుతూ అంబేడ్కర్ స్ఫూర్తిని దశ దిశల వ్యాప్తి చేయాలని కోరారు. న్యాయవాది ముప్పవరపు కిషోర్, రావులకొల్లు బ్రహ్మానందం, గాండ్ల హరిప్రసాద్, చనమాల కోటేశ్వరరావు, పంది నరసింహం, ఎస్. శ్రీనివాసులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

జరుగుమల్లి(సింగరాయకొండ): జరుగుమల్లి విద్యుత్ సబ్‌స్టేషన్‌లో మరమ్మతుల కారణంగా శనివారం ఉదయం 9 నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు విద్యుత్ సరఫరా నిలిపేస్తున్నట్లు ఆ శాఖ ఏఈ జి.హరీష్ ఒక ప్రకటనలో తెలిపారు. సబ్‌స్టేషన్ పరిధిలోని కె.బిట్రగుంట, నందనవనం, పంగులూరివారిపాలెం, వావిలేటిపాడు, జరుగుమల్లి, దావగూడూరు, చింతలపాలెం గ్రామాలతోపాటు పారిశ్రామిక వినియోగదారులకు కూడా విద్యుత్ సరఫరా నిలిపేస్తామని పేర్కొన్నారు.

రెండు ఇసుక ట్రాక్టర్ల పట్టివేత

ఉలవపాడు: మండల పరిధిలోని మన్నేటికోట సమీపంలోని మన్నేరు వద్ద అక్రమంగా తరలి వెళుతున్న రెండు ఇసుక ట్రాక్టర్లను పోలీసులు శుక్రవారం పట్టుకున్నారు. మన్నేరు నుంచి ఇసుక తరలిస్తున్నారన్న సమాచారం మేరకు ఇద్దరు పోలీసులు వెళ్లి ట్రాక్టర్లను ఆపగా.. డ్రైవర్లు పరారయ్యారు. ట్రాక్టర్లను స్టేషన్‌కు తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ఇండస్ట్రియల్ ఏరియాలో నేడు విద్యుత్ నిలిపివేత

చీమకుర్తి: మండలంలోని చీమకుర్తి, ఆర్.ఎల్.పురం, బూదవాడ పరిధిలోని ఇండస్ట్రియల్ ఏరియాలలో శనివారం విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఏఈ శ్రీనివాసరావు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. వాటితో పాటు చినరావిపాడు, బూసురపల్లి, పరిసర గ్రామాల్లో కూడా కరెంటు ఉండదని చెప్పారు. చీమకుర్తి తూర్పు సబ్ స్టేషన్, మర్రిచెట్లపాలెం సబ్‌స్టేషన్లలో రెండో శనివారం మరమ్మతుల నేపథ్యంలో కరెంటు సరఫరా నిలిపివేస్తున్నట్లు తెలిపారు. విద్యుత్ వినియోగదారులు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

అక్రమంగా మద్యం విక్రయిస్తున్న వ్యక్తి అరెస్టు

మద్దిపాడు: మండలంలోని గుండ్లాపల్లి సమీపంలో జాతీయ రహదారి వెంట అక్రమంగా మద్యం అమ్ముతున్న వ్యక్తిని స్థానిక ఎస్సై శ్రీరామ్ పట్టుకుని అరెస్టు చేశారు. ఎస్సై విజువల్ పోలీసింగ్‌లో భాగంగా గుండ్లాపల్లి వైపు వెళ్తుండగా గుండ్లాపల్లి సమీపంలోని దాబా వద్ద చావా రామారావు అనే వ్యక్తి అక్రమంగా మద్యం విక్రయిస్తుండగా గమనించి పట్టుకున్నారు. అతన్ని సోదా చేయగా 9 క్వార్టర్ బాటిళ్ల మద్యం దొరికింది. దీంతో అతన్ని అరెస్టు చేసి స్టేషన్‌కు తరలించారు. అదే వ్యక్తి గతంలో నాలుగుసార్లు అక్రమంగా మద్యం అమ్ముతున్న కేసుల్లో ఉన్నట్లు పోలీసులు గుర్తించారు. కేసు నమోదు చేసి కోర్టుకు హాజరుపరచనున్నట్లు ఎస్సై తెలిపారు.

సీఎం జగనన్న దేశానికి ఆదర్శం

కనిగిరి రూరల్: సంక్షేమ పథకాలతో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి దేశంలో ఆదర్శ సీఎంగా నిలిచారని ఎమ్మెల్యే, టీటీడీ పాలక మండలి సభ్యుడు బుర్రా మధుసూదన్ యాదవ్ అన్నారు. పీసీపల్లి మండలం ముద్దపాడు పంచాయతిలోని బట్టు పల్లి, పాత బట్టుపల్లి, గ్రామాల్లో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం శుక్రవారం జరిగింది. ఎమ్మెల్యే బుర్రా ఇంటింటికి వెళ్లి ప్రభుత్వ పథకాల లబ్ధి బుక్ లెట్ ను అందచేశారు. సర్పంచ్ డబ్బుకొట్టు రవీంద్ర, శీలం సుదర్శన్, భాస్కర్ రెడ్డి, ఎంపీపీ అత్యాల జఫన్య, జెడ్పీటీసీ లక్ష్మీకాంతం రెడ్డి, జి. బొర్రారెడ్డి, చెరుకూరి సతీష్ చౌదరి, మూలే రాజశేఖర్‌రెడ్డి, ఎంపీటీసీలు భూమిరెడ్డి మాలకొండారెడ్డి, మూలే సీతా నారాయణరెడ్డి, డబ్బు కొట్టు రవీంద్ర, భాస్కర్, నజీర్, పరిమివెంకట్రావ్, మేకల మాల్యాద్రి, ఓంకార్‌రెడ్డి, దత్తాత్రేయ, కృష్ణ మహేష్ నాగ్, మూలె రాజశేఖర్‌రెడ్డి, పాల్గొన్నారు.

ఎస్సీ కమిషన్ చైర్మన్‌కు సత్కారం

ఒంగోలు: అమరావతి నుంచి మదనపల్లె వెళుతూ మార్గమధ్యంలో ఆగిన రాష్ట్ర ఎస్సీ కమిషన్ చైర్మన్ యం.విక్టర్ ప్రసాద్‌ను పలువురు దళిత సంఘాల నాయకులు కలిసి సత్కరించారు. ఈస్ట్‌కేబీలో కలుసుకుని పలు అంశాలపై సమీక్షలు నిర్వహించాలన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా దళితుల భూములు అగ్రకులస్తుల ఆక్రమణకు గురయ్యాయని వాటిపై సకాలంలో విచారణ చేయకుండా, ఛార్జిషీటు వేయకుండా ఉన్న అధికారులపై చర్యలు తీసుకోవాలన్నారు. ఎస్సీ సంక్షేమశాఖ జిల్లా అధికారి ఎస్.లక్ష్మానాయక్ ఉన్నారు.

సంక్షేమ పథకాలు వివరించడమే లక్ష్యం

- ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్ యాదవ్
- ఉత్సాహంగా జగనన్న మాభవిష్యత్తు కార్యక్రమం



హనుమంతునిపాడు: జగనన్న మా భవిష్యత్ అనే స్టిక్కరును అంటిస్తున్న ఎమ్మెల్యే బుర్రా



కనిగిరి: మహిళలతో సంక్షేమ లబ్ధి వివరాలను అడిగి తెలుసుకుంటున్న ఎమ్మెల్యే బుర్రా

కనిగిరి రూరల్: సంక్షేమ లబ్ధిని ప్రతి ఇంటిలో వివరించడమే మా నమ్మకం నువ్వే జగన్, జగనన్నే మాభవిష్యత్తు కార్యక్రమ ఉద్దేశమని ఎమ్మెల్యే, టీటీడీ పాలక మండలి సభ్యుడు బుర్రా మధుసూదన్ యాదవ్ అన్నారు. స్థానిక వైఎస్సార్ భవన్‌లో శుక్రవారం జరిగిన విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. ప్రజా ప్రతినిధులు, పార్టీ శ్రేణులు, గృహసారథులు, వలంటీర్లు సమష్టిగా కలిసి పనిచేయాలన్నారు. మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్, ఎంపీపీ దంతులూరి ప్రకాశం, జెడ్పీటీసీ మడతల కస్తూరిరెడ్డి, ఓకేరెడ్డి, మాజీ ఎంపీపీ పోతు కొండారెడ్డి, రంగనాయకుల రెడ్డి, వేల్పుల వెంకటేశ్వర్లు, సర్పంచ్ పోతు రమణారెడ్డి, రామనబోయిన శ్రీను, బాల కృష్ణారెడ్డి, సంగు సుబ్బారెడ్డి, సుదర్శన్ పాల్గొన్నారు.

హనుమంతునిపాడు: లింగంగుంట్ల పంచాయతీ రక్షణాపురంలో గ్రామస్తులు ఎమ్మెల్యే బుర్రాకు స్వాగతం పలికారు. పథకాలు జాబితాను చదివి వినిపించారు. జగనన్న మా భవిష్యత్ అనే స్టిక్కర్‌ను ప్రతి ఇంటి గుమ్మలో గోడలకు అంటించి కరపత్రాలు పంపిణీ చేశారు. ఎంపీపీ గాయం సావిత్రి, యక్కంటి శ్రీనివాసులరెడ్డి, మద్ది తిరుపతయ్య, గాయం బలరామిరెడ్డి, భవనం క్రిష్ణారెడ్డి, సానికొమ్ము మధుసూదన్‌రెడ్డి, శ్యామల సాంబిరెడ్డి, కొదమల బెంజి, సర్పంచ్ రత్తాలు, కత్తి రాజారావు, జి.ఆదినారాయణరెడ్డి, కేతిబోయిన వెంకట కాశయ్య, ముసలయ్య, కలుకూరి చిన్న, షేక్ మౌలాలి పాల్గొన్నారు.

పామూరు: జగనన్నే మా భవిష్యత్తు, మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమానికి విశేష స్పందన లభిస్తోంది. వైఎస్సార్ సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి గంగసాని హుసేన్‌రెడ్డి, జెడ్పీటీసీ చప్పిడి సుబ్బయ్య, సచివాలయ మండల కన్వీనర్ షేక్.ఖాదర్‌బాషాల ఆధ్వర్యంలో కార్యక్రమం చేపట్టారు. సర్పంచ్ మన్నేపల్లి విజయ్‌శేఖర్, గాజులపల్లి వెంకటేశ్వరరెడ్డి, గట్లా విజయభాస్కర్‌రెడ్డి, మస్తాన్, సచివాలయ కన్వీనర్లు, గృహసారథులు పాల్గొన్నారు.

సీఎస్‌పురం (పీసీపల్లి): జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జెడ్పీటీసీ మేకల శ్రీనివాసులు అన్నారు. బైరెడ్డి తిరుపతిరెడ్డి, భువనగిరి వెంకటయ్య, పాలకొల్లు వెంకటేశ్వర రెడ్డి, అటేలయ్య, సర్పంచ్ ఊటుకూరి సుదర్శనం, వాడా లక్ష్మిరెడ్డి, మితికేల గురవయ్య, చీపి వెంగమ్మ, ఉర్లగంటి శ్రీనివాసులు, బత్తుల మాలకొండయ్య, చీపి శ్రీనివాసులు, షేక్ బుజ్జి, దుగ్గిరెడ్డి జయరెడ్డి, బలభద్ర జాన్‌బాబు, కమ్మనేతి సుబ్బమ్మ వెంకటేశ్వర్లు, అద్దంకి రమణయ్య, పి. శేషాద్రి పాల్గొన్నారు.

కనిగిరి రూరల్: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డితోనే మంచి భవిష్యత్తు ఉంటుందని ఎమ్మెల్యే మధుసూదన్ యాదవ్ అన్నారు. శుక్రవారం జగనన్నే మా భవిష్యత్తు, మా నమ్మకం నువ్వే జగనన్న కార్యక్రమాలను పట్టణంలో ప్రారంభించారు. మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్, పట్టణ అధ్యక్షుడు రంగనాయకులరెడ్డి, ఎంపీపీ ప్రకాశం, జెడ్పీటీసీ కస్తూరిరెడ్డి, వేల్పుల వెంకటేశ్వర్లు, మాణిక్యరావు, దాసరి పద్మ, సయ్యద్ రిజ్వాన ఖాలక్, నక్కా రామకృష్ణా, తమ్మినేని సుజాత, వై దేవరాజ్, రామనబోయిన ప్రశాంతి శ్రీను, చోప్పరపు మాధవి, దేవకి సత్యావతి, ఖాజామొహిద్దీన్, చింతం శ్రీను, పెన్నా ఏడుకొండలు, సచివాలయ కన్వీనర్లు షరీఫ్, డాక్టర్ రసూల్, తిరుపతయ్య, పాపసాని కృష్ణారెడ్డి, దశరథరెడ్డి, ఖాదర్‌వలి, మన్సూర్, ఎస్‌డీ రసూల్, బసిరెడ్డి పిచ్చిరెడ్డి, ప్యారీజాన్, మన్సూర్, ఖాజా, నాగూర్‌వలి, నాగూర్‌బీ, భారతి, నల్లబాల రత్తమ్మ, బాలకృష్ణారెడ్డి, మీరావలి, మాజీ ఎంపీటీసీ జిలాని, జానీ, ఏఎంసీ డైరెక్టర్ ఓబులేసు, నారాయణ, పఠాన్ ఖాదర్‌ఖాన్, కె. పెద్దన్న దాసరి మురళి, అబ్రహం లింకన్ ,పాల్గొన్నారు.

పీసీపల్లి, (కనిగిరి రూరల్): మండలంలోని బట్టుపల్లి గ్రామంలో జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమంను ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్ యాదవ్ ప్రారంభించారు. శీలం సుదర్శన్, సర్పంచ్ డబ్బుకొట్టు రవీంద్ర, ఎంపీపీ అత్యాల జఫన్య, జెడ్పీటీసీ ఓకేరెడ్డి, జి. బొర్రారెడ్డి, చెరుకూరి సతీష్ చౌదరి, భాస్కర్, కొండారెడ్డి, నజీర్ పాల్గొన్నారు.



కనిగిరి: మాట్లాడుతున్న ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్ యాదవ్



పామూరు: బుక్‌లెట్‌లు అందజేస్తున్న హుసేన్‌రెడ్డి, జెడ్పీటీసీ



సీఎస్‌పురం: డీజీపేటలో ప్రజలతో మాట్లాడుతున్న నాయకులు

మంగమ్మ గరటయ్యకు ప్రత్యేక పూజలు

మంగమ్మపల్లి, (హనుమంతునిపాడు): మండల పరిధిలోని నందనవనం పంచాయతీ మంగమ్మపల్లి గ్రామంలో వెలసిన మంగమ్మ గరటయ్య స్వాముల తిరునాల సందర్భంగా శుక్రవారం టీటీడీ పాలక మండలి సభ్యులు కనిగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్ యాదవ్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముందుగా ధ్వజస్తంభం వద్ద కొబ్బర కాయను కొట్టి మంగమ్మ తల్లిని దర్శించుకున్నారు. పాపిరెడ్డిపల్లిలో కుంకుమ బండ్లను ప్రారంభించారు. ఎంపీపీ గాయం సావిత్రి, యక్కంటి శ్రీనివాసులరెడ్డి, గాయం బలరామిరెడ్డి, క్రిష్ణారెడ్డి, మండల సానికొమ్ము మధుసూదన్‌రెడ్డి, మద్ది తిరుపతయ్య, నాగబ్రహ్మాచారి, శ్యామల సాంబిరెడ్డి, గండ్లపర్తి ఆదినారాయణ రెడ్డి, కె. వెంకట కాశయ్య, బంకా నరిసింహులు పాల్గొన్నారు.



మంగమ్మపల్లి.: కుంకుమ బండి ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే బుర్రా

ఏరువారిపల్లిలో ఎమ్మెల్యే బుర్రా ప్రత్యేక పూజలు

కనిగిరి రూరల్: మండలంలోని ఏరువారిపల్లి అంకాళమ్మగుడిలో శుక్రవారం ఎమ్మెల్యే, టీటీడీ పాలక మండలి సభ్యుడు బుర్రా మధుసూదన్ యాదవ్ ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ అభివృద్ధికి పూర్తి సహాయ సహకారాలు అందిస్తానన్నారు. సర్పంచ్ దమ్ము వెంకటయ్య, ఎంపీటీసీ మేడం రమణారెడ్డి, ఎంపీపీ అత్యాల జఫన్య, జెడ్పీటీసీ లక్ష్మీకాంతం రెడ్డి, జి. బొర్రారెడ్డి, చెరుకూరి సతీష్ చౌదరి, ఓకేరెడ్డి, డబ్బు కొట్టు రవీంద్ర తదితరులు పాల్గొన్నారు.

కోదండరామ స్వామి శాంతి కల్యాణం

పామూరు: మండలంలోని వగ్గంపల్లె గ్రామంలో శ్రీకోదండరామస్వామి నూతన ఆలయ ప్రథమ వార్షికోత్సవం సందర్భంగా స్వామివారి శాంతి కల్యాణోత్సవం శుక్రవారం ఘనంగా నిర్వహించారు. సాయంత్రం మేళతాళాల నడుమ గ్రామోత్సవం నిర్వహించారు. బైరెడ్డి జయరామిరెడ్డి, రెక్కల అనితారెడ్డి, దేవనబోయిన సుబ్బయ్య, రెక్కల రమణారెడ్డి పాల్గొన్నారు.



పామూరు: కోదండరామస్వామి కల్యాణోత్సవంలో తాళిచూపుతున్న అర్చకులు, పాల్గొన్న భక్తులు

వెలిగండ్ల: పాలేటివాగు సమీపంలో కొలువైన పోలేరమ్మ తిరునాళ్ల గురువారం రాత్రి, శుక్రవారం అత్యంత వైభవంగా నిర్వహించారు. అమ్మవారి కలశం ఊరేగింపుగా తీసుకునివచ్చారు.

భక్తిశ్రద్ధలతో గుడ్ ఫ్రైడే



సీఎస్‌పురం: శిలువను మోస్తూ ప్రదర్శన నిర్వహిస్తున్న సంఘస్తులు



హనుమంతునిపాడులో ఆర్సీఎం భక్తులు సిలువ యాత్ర

సీఎస్‌పురం (పీసీపల్లి): గుడ్ ఫ్రైడే పర్వదినాన్ని శుక్రవారం మండలంలో ఘనంగా నిర్వహించారు. డీజీపేటలో ఫాదర్ రాజ్‌కుమార్ ఆధ్వర్యంలో క్రైస్తవులు గ్రామానికి వెలుపల విద్యుత్ సబ్‌స్టేషన్ వద్ద ఉన్న శిలువ వద్దకు చేరి అక్కడి నుంచి శిలువను మోస్తూ క్రిష్టియన్ పాలెంలో ప్రదర్శన నిర్వహించారు. మాజీ సర్పంచ్ కువ్వారపు యాకోబు, సంఘస్తులు పాల్గొన్నారు.

హనుమంతునిపాడు: ఆర్సీఎం చర్చి పరిధిలో భక్తులు సిలువను ఎత్తుకుని యాత్ర నిర్వహించి ప్రత్యేక ప్రార్థలు జరిపారు. భక్తులు మందిరాల్లో ప్రార్థలు చేశారు.

వెలిగండ్ల: క్రీస్తు మార్గం అనుసరణీయమని పాస్టర్లు ప్రబోధించారు. శుక్రవారం వెలిగండ్ల, మొగళ్లూరు, గోకులం, గుడిపాటిపల్లి, పి రాళ్లపల్లి, వెదుళ్లచెరువు, కంకణంపాడు, ఇమ్మడిచెరువు, మోటుపల్లి, మరపగుంట్ల, నాగిరెడ్డిపల్లి, కొట్టాలపల్లి గ్రామాల్లో గుడ్‌ఫ్రైడే సందర్భంగా ఆయా చర్చిల్లో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు.



పామూరు: క్రీస్తు బోధనలు వివరిస్తున్న పాస్టర్ జోసఫ్

పామూరు: క్రీస్తు బోధనలు అనుసరణీయమని పాస్టర్ ఆర్.జోసఫ్ అన్నారు. గుడ్‌ఫ్రై డే వేడుకలను శుక్రవారం మండల కేంద్రమైన పామూరుతోపాటు మండలంలోని పలు చర్చిల్లో నిర్వహించారు. స్థానిక సీఎస్‌పురం రోడ్డులోని తెలుగు బాప్టిస్టు చర్చిలో నిర్వహించిన కార్యక్రమంలో పాస్టర్ జోసఫ్ మాట్లాడుతూ భగవంతుడు ఒక్కడే అనేది అన్నిమతాల సారాంశమన్నారు.



టంగుటూరులో దైవసందేశాన్ని ఆచరిస్తున్న విశ్వాసులు

పొన్నలూరు: స్థానిక తెలుగు బాప్టిస్ట్ చర్చిలో ఉపవాస ప్రార్థనలు చేశారు. పాస్టర్ చుండి ప్రభాకర్ దైవ సందేశాన్ని వినిపించారు. అనంతరం విశ్వాసులకు విందు ఏర్పాటు చేశారు.

సింగరాయకొండ: స్థానిక కందుకూరు రోడ్డు సెంటర్‌లోని తెలుగు బాప్టిస్ట్ టౌన్ చర్చిలో ఎం.సైమన్‌బాబు ఆధ్వర్యంలో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. కార్యక్రమంలో విశ్వాసులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

టంగుటూరు: స్థానిక వెంకటాయపాలెం రోడ్డులోని న్యూలైఫ్ పరిశుద్ధ ఆరాధన మందిరంలో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. జయవరం గ్రామంలోని జాయ్ చర్చిలో పాస్టర్ డేవిడ్ లివింగ్‌స్టన్, టంగుటూరులోని నూతన ఎరుషలేం చర్చిలో దైవ సందేశాన్ని అందించారు.

ఇది సంక్షేమ ప్రభుత్వం.. చేసిందే చెబుతాం

- వైఎస్సార్ సీపీ కొండపి నియోజకవర్గ ఇన్‌చార్జి వరికూటి అశోక్‌బాబు
- చంద్రబాబు, వైఎస్ జగన్ ప్రభుత్వాల పనితీరు పోల్చి చూపిస్తూ కరపత్రాలతో ప్రచారం



సింగరాయకొండలో ప్రభుత్వ పథకాలను వివరిస్తున్న వరికూటి, డాక్టర్ అశోక్‌రెడ్డి

సింగరాయకొండ: ప్రభుత్వ పథకాల వల్ల ప్రజలకు చేకూరిన లబ్ధిని తెలియజెప్పడమే ×జగనన్నే మా భవిష్యత్తు.. నువ్వే మా నమ్మకం జగన్ె కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని వైఎస్సార్ సీపీ కొండపి నియోజకవర్గ ఇన్‌చార్జి వరికూటి అశోక్ బాబు పేర్కొన్నారు. మండలంలోని పాకల బస్టాండ్ సెంటర్‌లోని కళ్యాణ మండపంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. అర్హతే ప్రామాణికంగా అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలు అందించిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌కు దక్కుతుందన్నారు. ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించిన హామీలు 98 శాతం అమలయ్యాయని గుర్తుచేశారు. అదే చంద్రబాబు తాను ప్రకటించిన 600 పథకాల్లో కేవలం 60 మాత్రమే ప్రజలకు అందించారని ఎద్దేవా చేశారు. గడప గడపకూ వెళ్లాలంటే ధైర్యం ఉండాలని, ఆ తెగువ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి ఉందన్నారు. ప్రతి ఇంటికీ వెళ్లి ప్రభుత్వ పనితీరును, టీడీపీ పాలనను వివరించి ప్రజల అభిప్రాయాలు తెలుసుకుంటామన్నారు. ప్రజల ఇష్టంతో వారి ఇంటికి, సెల్‌ఫోన్‌కు స్టిక్కర్ అతికిస్తామని వివరించారు. కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే స్వామి ఇంటికి కూడా వెళ్తామని చెప్పారు. పార్టీ వైద్య విభాగం రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ బత్తుల అశోక్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ.. దేశంలో ఎక్కడా లేని విధంగా రాష్ట్రంలో ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమం చేపట్టి పేద ప్రజల ఇంటికే డాక్టరును పంపిస్తున్న సీఎం వైఎస్ జగన్ మాత్రమేనన్నారు. అనంతరం నువ్వే మా నమ్మకం జగన్ కార్యక్రమాన్ని ప్రారంభించి మొదటగా వాసా వెంకారెడ్డి ఇంటికి వెళ్లి కార్యక్రమ ఉద్దేశాన్ని వివరించి ఇంటి గోడ మీద స్టిక్కర్ అతికించారు. వైస్ ఎంపీపీ సామంతుల రవికుమార్‌రెడ్డి, ఎంపీటీసీలు గోళ్లమూడి అశోక్‌కుమార్‌రెడ్డి, ఏపూరి శ్రీనివాసులు, కొండూరి అంకయ్య, సర్పంచ్ బల్లెల ప్రభాకరరెడ్డి, జిల్లా ప్రచార కమిటీ అధ్యక్షుడు, నియోజకవర్గ జేసీఎస్ కన్వీనర్ చింతపల్లి హరిబాబు, వడ్డేల కార్పొరేషన్ డైరెక్టర్ యనమల మాధవి, యన్నాబత్తిన చిన్నా, జేసీఎస్ కన్వీనర్ తన్నీరు సుబ్బారావు, గ్రామ కమిటీ అధ్యక్షుడు కేశవరపు కృష్ణారెడ్డి, సోమిశెట్టి సురేష్, రాజు వెంకటేశ్వరరెడ్డి, షేక్ సలీంబాషా, షేక్ పటేల్, కాళహస్తి వెంకారెడ్డి, గ్రామ సచివాలయ కన్వీనర్లు, గృహ సారథులు తదితరులు పాల్గొన్నారు.

➤ జరుగుమల్లి మండలంలోని జరుగుమల్లి, వావిలేటిపాడు గ్రామాల్లో మండల జేసీఎస్ రామచంద్రరావు ఆధ్వర్యంలో నువ్వే మానమ్మకం జగన్ కార్యక్రమం నిర్వహించారు. సర్పంచ్ పున్నారావు, బత్తిన మనోహరరావు, దుంపా అనిల్‌కుమార్‌రెడ్డి పాల్గొన్నారు.

కొండపి: స్థానిక అంబేడ్కర్ నగర్‌లో శుక్రవారం సాయంత్రం వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ గోగినేని వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో మండల సచివాలయ కన్వీనర్ గొట్టిపాటి మురళి, వైస్ ఎంపీపీ రావులపల్లి కోటరాజు, ఆరికట్ల కోట్లింగయ్య, కసిరెడ్డి శేఖర్ రెడ్డి, నరాల చిన్నబ్బి, డీలర్ రమణయ్య, గృహసారథులు యనమద్ని హరిప్రసాద్, యనమద్ని శిరీషా, సచివాలయ కన్వీనర్ మేడిద ఈశ్వరమ్మతో పాటు స్థానిక నాయకులు యనమద్ని శేషమ్మ, పల్లె శివరావు, మేడిద బ్రహ్మయ్య, నారాయణ, యనమద్ని సిద్ధు, బద్రి, పృథ్వీరాజ్ తదితరులు పాల్గొన్నారు.

మర్రిపూడి: మండల కేంద్రమైన మర్రిపూడిలో శుక్రవారం జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమం మండల జేసీసీ కన్వినర్ పూనూరి సంజీవరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమంలో గృహసారథులు తాతా వెంకటేశ్వర్లు, ఇండ్లా బసవమ్మ, సచివాలయ కన్వినర్ చేరెడ్డి పెద్దిరెడ్డి, ఏఎంసీ డైరెక్టర్ కొమరా రమణయ్య, మాజీ సర్పంచ్ మర్రిపూడి శ్రీనివాసులు, సూరే రాఘవరెడ్డి, తిరగాబత్తిని వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.



మర్రిపూడిలో జగనన్న కిట్లు అందజేస్తున్న పూనూరి సంజీవరెడ్డి



కోటపాడులో పాల్గొన్న పార్టీ నేతలు

పొన్నలూరు: మండలంలోని కోటపాడు సచివాలయ పరిధిలో జగనన్నే మా భవిష్యత్తు, మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమం జేసీఎస్ మండల కన్వీనర్ పిల్లి తిరుపతిరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. గృహ సారథులకు కిట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ పల్నాటి వెంకటేశ్వరరెడ్డి, ఎంపీపీ కొండా బత్తిన మాధవరావు, నారపురెడ్డి మహేష్, బాలు ఈశ్వర్‌రెడ్డి, కాటూరి రంగారావు, కప్పల దానియేలు, గృహసారథులు పాల్గొన్నారు.



టంగుటూరులో ఎంబీసీ డైరెక్టర్ పుట్టా వెంకట్రావు, సచివాలయ కన్వీనర్ పులిచర్ల కోటిరెడ్డి

టంగుటూరు: మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమం టంగుటూరు 4వ సచివాలయం పరిధిలోని నార్తు బీసీ కాలనీలో రాష్ట్ర ఎంబీసీ డైరెక్టర్ పుట్టా వెంకట్రావు, సచివాలయ కన్వీనర్ పులిచర్ల కోటిరెడ్డి శుక్రువారం ప్రారంభించారు. కార్యక్రమంలో దాసరి సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

మన ఆరోగ్యం మన చేతుల్లోనే



మాట్లాడుతున్న చైర్మన్ గఫార్

కనిగిరి రూరల్: ఆరోగ్య జాగ్రత్తలు పాటించినప్పుడే సంతోషకరమైన జీవితం లభిస్తుందని మున్సిపల్ చైర్మన్ ఎస్‌కే అబ్దుల్ గఫార్ అన్నారు. స్థానిక వసతి గృహంలో సంక్షేమ అధికారి లలితా బాయి అధ్యక్షతన ప్రపంచ ఆరోగ్య దినోత్సవం పురస్కరించుకుని న్యాయ విజ్ఞాన సదస్సు శుక్రవారం జరిగింది. బార్ అసోసియేషన్ అధ్యక్షుడు పాశం పిచ్చయ్య, రమేష్ బాబు, కిరణ్‌కుమార్, వలంటీర్లు పాల్గొన్నారు. అనంతరం పదో వార్డులో మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్, కౌన్సిలర్ దాసరి మురళి శుక్రవారం పర్యటించారు. శానటరీ ఇన్‌చార్జి ఇన్‌స్పెక్టర్ చెన్న కేశవులు, సెక్రటరీ నాగలక్ష్మి పాల్గొన్నారు.